సైబర్ సెక్యూరిటీ పాలసీని తెచ్చిన తొలి రాష్ట్రం తెలంగాణ

మంత్రి కెటిఆర్

మన తెలంగాణ/హైదరాబాద్ : దేశంలోనే ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చిన తొలి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 230కి పైగా టెక్నాలజీ కంపెనీలు ఉన్నాయనీ, అవన్నీ హైదరాబాద్ నుంచే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సురక్షితమైన, విశ్వసనీయమైన సైబర్ స్పేస్ ను సృష్టించడానికి, సైబర్ సెక్యూరిటీలో సృజనాత్మకత, వ్యవస్థాపకత, సామర్థ్యాన్ని పెంపొందించడానికి 2018లో హైదరాబాద్ లో సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ఒక సార్వత్రిక దృగ్విషయం అయినప్పటికీ, ప్రతి దేశం, ప్రతి ప్రాంతం దాని స్వంత స్థానిక సవాళ్లను కలిగి ఉంటుందన్నారు. దీనికి స్థానికీకరించిన పరిష్కారాలు అవసరమనీ, భారతీయీకరించిన పరిష్కారాల వైపు చూడటం ప్రారంభించాలని ఆయన సైబర్ ఆర్మ్ ను కోరారు. హైదరాబాద్‌లో ఇజ్రాయెల్‌కు చెందిన సైబర్ ఆర్మ్ ఆర్ అండ్ డి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఐడెంటిటీ సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థ సైబర్ ఆర్మ్ హైదరాబాద్‌లో తమ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇజ్రాయెల్ వెలుపల సైబర్ ఆర్మ్ ఏర్పాటు చేసిన అతిపెద్ద పరిశోధనఅభివృద్ధి కేంద్రం ఇదేనని తెలిపారు. సైబర్ దాడుల నుంచి రక్షణ కల్పించడంపై దృష్టి సారించే పరిష్కారాల అభివృద్ధి, పంపిణీని వేగవంతం చేయడంలో హైదరాబాద్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇజ్రాయిల్ తర్వాత సైబర్ ఆర్మ్ అతిపెద్ద ఆర్ అండ్ డి కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందని తెలిపారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో డేటా అత్యంత విలువైనదిగా పేర్కొంటూ దాని భద్రతకు ప్రాధాన్యం పెరుగుతోందని తెలిపారు. సైబర్ ప్రపంచంలో నిజమైన యుద్ధాలు జరుగుతాయనీ, అక్కడనే దేశ మౌలిక సదుపాయాలపై దాడి జరుగుతుందని, దేశాలు ఒకదానిపై మరొకటి పైచేయి సాధించడానికి ప్రయత్నిస్తాయన్నారు. సైబర్ ప్రపంచంలో సంస్థలు ఒకదానిపై మరొకటి స్కోర్ చేయడానికి ప్రయత్నిస్తాయని కూడా పేర్కొన్నారు. సైబర్ ఆర్మ్ విస్తరణ కొత్త ఉద్యోగాలు, అవకాశాలను సృష్టిస్తుందనీ, హైదరాబాద్‌లో వారి ఉనికి సైబర్ సెక్యూరిటీ నైపుణ్యానికి కేంద్రంగా నగరాన్ని స్థాపించడానికి సహాయపడుతుందన్నారు. కాగా, 'హైదరాబాద్‌లో ఆర్ అండ్ డి సెంటర్‌ను ప్రారంభించడం అధునాతన గుర్తింపు భద్రతా ప్లాట్ ఫామ్ ను అందించాలనే సైబర్ ఆర్మ్ విజన్ కు అనుగుణంగా ఉంది' అని సైబర్ ఆర్మ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ పెరెట్జ్ రెగెవ్ అన్నారు. ప్రొడక్ట్ మేనేజ్ మెంట్, ఆర్ అండ్ డి టీమ్స్ తో పాటు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ మా ర్కెటింగ్ కూడా ఈ కేంద్రంలో ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 200 మంది ఉద్యోగులు ఉన్నారనీ, వీరి సంఖ్య క్రమంగా పెంచాలని యోచిస్తున్నామని తెలిపారు. 'హైదరాబాద్‌లో మా కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం వ్యూహాత్మకం. ఇది భారతదేశంలోని మా కస్టమర్లుభాగస్వాములకు మా ప్రతిస్పందనలు మద్దతును మెరుగు పరచడానికి మాకు మరింత సౌకర్యవంతంగా అనుమతిస్తుంది. ఇది మా గ్లోబల్ కస్టమర్ బేస్ కోసం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాం' అని ఇండియా రీజినల్ సేల్స్ డైరెక్టర్ రోహన్ వైద్య అన్నారు.

పేదల పాలిట గుదిబండగా కేంద్రం

- నేడు నియోజకవర్గ కేంద్రాల్లో, రేపు మండల కేంద్రాల్లో ఆందోళనలు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మన తెలంగాణ/ హైదరాబాద్ : గ్యాస్ సిలెండర్ ధరను కేంద్ర ప్రభుత్వం మరోసారి పెంచి.. మహిళలపై గుదిబండను మోపిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గ్యాస్ ధర పెరిగిందని ఆందోళన చెందుతున్న ప్రజలపై మరోసారి రూ.50 పెంచడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పెట్రో, డీజిల్ ధరలే గాక గ్యాస్ ధరలు కూడా పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నీ పెంచి, ఒకరిద్దరిని పోషిస్తున్నట్లుగా మంత్రి ఆరోపించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్రం పెంచిన నిత్యావసర సరుకులు, గ్యాస్ ధర పెంపునకు నిరసనగా 2వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో, 3వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, మహిళలతో కలిసి ధర్నాలు, ఆందోళనలు నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు.

సిలిండర్ ధరను తగ్గించండి

బోయినపల్లి వినోద్ కుమార్

మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఎల్‌పిజి సిలిండర్ ధరలను మరోసారి పెంచడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ద్వారా ప్రధాని మోడి ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చేదు బహుమతి ఇచ్చారని వినోద్ కుమార్ విమర్శించారు.

అంతర్జాతీయం గా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్న తరుణంలో దేశంలో మాత్రం ప్రధాని మోడి అనైతికంగా ఎల్‌పిజి సిలిండర్ ధరలను పెంచారని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే సామాన్యుల నడ్డివిరుస్తూ , మహిళలపై ఆర్థిక భారం మోపుతూ ప్రధా ని మోడి ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను మరోసారి పెంచారని ఇది అత్యంత విచారకరమని వినోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎనిమిదేళ్ళ కాలంలో దాదాపు 745 రూపాయలు సిలిండర్ ధరలు పెరిగాయని, వెంటనే ఈ ధరలను తగ్గించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

నవీన్ హత్య కేసులో దర్యాప్తు వేగవంతం

- మూడు సార్లు విచారణ, చివరికి కౌన్సెలింగ్
- నోరువిప్పని హరి గర్ల్‌ఫ్రెండ్

మన తెలంగాణ/హైదరాబాద్ : నవీన్ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ క్రమంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నవీన్‌ను హత్య చేసిన విషయం తన స్నేహితుడు, స్నేహితురాలు, తండ్రికి నిందితుడు చెప్పాడు. ఇంత జరిగినా వీరిలో ఏ ఒక్కరు కూడా పోలీసులకు సమాచారం అందించకపోవడంతో ఉన్నతాధికారులు ఈ ముగ్గురిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఇక అన్నింటికి మించి హరి హరకృష్ణ స్నేహితురాలు పోలీసులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఇప్పటికే మూడు సార్లు ఆమెను విచారించగా నోరు విప్పకపోవడంతో పోలీసులు ఆమెను సఖి సెంటర్‌లో కౌన్సెలింగ్‌కు పంపారు. అయినప్పటికీ ఆ అమ్మాయి తీరు మారలేదని సమాచారం. ఈ క్రమంలో తదుపరి చర్యలకు పోలీసులు ఉపక్రమించారు. నిందితుడు హరిహరకృష్ణను కస్టడీకి తీసుకుని.. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా దర్యాప్తును త్వరగా కొలిక్కి తీసుకురావాలని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు.. హరిహరకృష్ణను 8 రోజుల పాటు కస్టడీకి అనుమతించాలని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి రంగారెడ్డి జిల్లా కోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. ఇరువర్గాల వాదనలు విన్న కోర్ట్.. తీర్పును గురువారానికి వాయిదా వేసింది.

మెస్ చార్జీలు పెంపు హర్షణీయం

మన తెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 25 శాతం పెంచుతూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రికి ప్రతిపాదన పంపడం పట్ల రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు కిశోర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్‌సి అభ్యర్థి విజయ్‌కుమార్‌కు మద్దతు

మనతెలంగాణ/హైదరాబాద్: ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బిసిటిఎ) అభ్యర్థి విజయ్‌కుమార్‌కు రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం(ఎస్ఎల్‌టిఎ, టిఎస్) మద్దతు ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల అంశంపై బుధవారం సుందరయ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు.

చదువు ఒత్తిడి భరించలేక ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

- కళాశాల వేధింపులు కారణమంటున్న తల్లిదండ్రులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

మన తెలంగాణ/ నార్సింగి: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రయివే టు జూనియర్ కళాశాలలో యజమాన్యం వేధింపులు, చదువుల ఒత్తిడి భరించలేక ఓ విద్యార్థి కళాశాలలోని క్లాస్ రూంలో ఉరి వేసుకున్న సంఘటన చో టు చేసుకుంది. మధ్య తరగతి కుటుంబం అయినప్పటికి తమ పిల్లలకు నా ణ్యమైన విద్యను అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలకున్న ఆ తల్లిదండ్రు ల ఆశలు అడియాశలవ్వటమే కాకుండా వారికి పుత్రశోకం మిగిలింది. ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన నాగుల రాజు కుమారుడు నాగుల సాత్విక్ (16) గా గు ర్తించారు. విద్యార్థి ఆత్మహత్య తో విద్యార్థి సంఘాలు,మృతుని తల్లిదండ్రులు రోడ్డుపై భైటాయించి ధర్నా చేయడంతో కళాశాల ప్రాంతమంతా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితులను చక్కదిద్దారు. విద్యార్థి మృతిపై కేసు నమెదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నార్సింగి సిఐ శివకుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థి సాత్విక్ రాత్రి పదిన్నర గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తమ కు సమాచారం అందిందని మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సెక్షన్ 305 క్రింద కేసు నమోదు చేశామన్నారు. సాత్విక్ మృతి చెందటానికి ముం దు రాసిన సూసైడ్ లెటర్ ఆధారంగా మృతికి కారణమైన వారిని తాము అ దుపులోకి తీసుకున్నామన్నా రు. కళాశాల యాజమాన్యం ఒత్తిడి, వేధింపుల వల్లే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని వారి తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారని, వాటి ఆధారంగా విచారణ చేపట్టినట్లు తెలిపారు. నన్ను క్షమించమని అమ్మానాన్నలను మృతుడు సూసైడ్‌లేఖలో కోరారు.

జాకోబ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్-లిక్విడేషన్‌లోనిది
(గౌ॥ ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వు తేది: 01.09.2022 ప్రకారం లిక్విడేషన్ ప్రక్రియ క్రింద కంపెనీ)
నమోదిత కార్యాలయము: ఇ.నం. 1-21, నం. 3, 2వ అంతస్తు, గుట్టల బేగంపేట్, మూడాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ. మొబైల్: 9989267530.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా, ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ 2016 మరియు అందులోని రెగ్యులేషన్ క్రింద దిగువ పట్టికలో తెలిపిన ఆస్తులు ఇ-వేలం ప్లాట్‌ఫారం https://www.bankauctions.in ద్వారా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ 4 క్లోజర్ ద్వారా ఇ-వేలం ద్వారా విక్రయించబడును

టెండరు డాక్యుమెంట్ జారీ	గురువారము, 02.03.2023
డాక్యుమెంట్ దాఖలు మరియు దరఖాస్తు కొరకు ఆఖరి తేది	గురువారము, 16.03.2023
అర్హత గల బిడ్డరు యొక్క డిక్లరేషన్ ఆఖరి తేది	శనివారము, 18.03.2023
స్థలము/ప్లాంట్ తనిఖీ & క్షుణ్ణంగా విచారించుటకు తేది & సమయం	శనివారము, 25.03.2023 (ఉ. 11.00 గంటల నుండి సా. 05.00 గంటల వరకు)
బయానా దాఖలుకు ఆఖరి తేది	బుధవారము, 29.03.2023
బిడ్డరుకు లాగ్-ఇన్ క్రెడెన్షియల్స్ జారీ	శుక్రవారము, 31.03.2023
వేలం తేది & సమయం	బుధవారము, 01.04.2023న మ. 02.00 గంటల నుండి సా. 04.00 గంటల వరకు

అమ్మకము కొరకు ఆస్తుల & అస్సెట్స్ యొక్క ప్రాథమిక వివరణ

అస్సెట్ ఐడి	అస్సెట్ యొక్క సంక్షిప్త వివరణ	రూపాయలు రిజర్వు ధర	బయానా మొత్తం	గుణింతాలలో బిడ్డు పెంపుదల మొత్తం
టవర్ క్రేన్	రంగారెడ్డి-501203, శంకరపల్లి, మోకిలా నుండి కొండకల్‌కు పోవు రోడ్డు, సర్వే నం. 387, 388 & 394 నుండి 404 వద్ద ఉన్న మార్చివేసిన స్థితిలో ఏసిఇ టవర్ క్రేన్, మోడల్ టిసి 5040, తయారీ 2015.	22,80,000	2,28,000	1,00,000

1. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఇ-మెయిల్: chandra61ca@gmail.com ద్వారా లేదా మెస్సర్స్ 4 క్లోజర్ వెబ్‌సైట్ https://bankauctions.inపై లభ్యమగు ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమనిబంధనలు, ఇ-వేలం బిడ్ ఫారం, అర్హతా ప్రమాణాలు, బిడ్డర్లకే డిక్లరేషన్, అవసరమైన బయానా వగైరా వివరాలను కలిగిన **COMPLETE E-AUCTION PROCESS INFORMATION DOCUMENT**ను రెఫర్ చేయవచ్చును.
2. లిక్విడేటర్ ఏ సమయములోనైన ఇ-వేలంలోని ఏదేని నియమనిబంధనలను అంగీకరించుట లేదా తిరస్కరించుట లేదా పొడిగించుట లేదా మార్చివేయుట వగైరా చేయుటకు హక్కు కలిగియున్నారు.
3. ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే", "అక్కడ ఏమున్నదో అదే", "అక్కడ ఎది ఉంటే అదే" మరియు "ఎటువంటి రీకోర్స్‌లేని" పద్ధతిపై నిర్వహించబడును.

తేది: 02.03.2023 చంద్ర శేఖర్ అరవింద, లిక్విడేటర్
ప్రదేశం: హైదరాబాద్ మొబైల్: 9989267530
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00670/2017-18/11138

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
డ్రైస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-2 (20945)
ఇం.నెం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్- 500020, టెలిఫోన్: 040-23461616, ఇ-మెయిల్: sbi.20945@sbi.co.in

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన
రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: 22 నవంబర్ 2022తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత: మెస్సర్స్ గణేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీ, (ప్రతినిధిగా శ్రీ పి.సచిన్ కుమార్ తండ్రి శ్రీ పి. దత్తాత్రేయ (లేట్)-ప్రొప్రైటర్), చిరునామా: 3-1-264/1బి, రాంపూర్ రోడ్, ఆదిలాబాద్-504001. హామీదారులు: 1) శ్రీ పి.సచిన్ కుమార్ తండ్రి శ్రీ పి. దత్తాత్రేయ (లేట్), చిరునామా: 3-1-264/1బి, రాంపూర్ రోడ్, ఆదిలాబాద్-504001. 2) శ్రీ పి. గణేష్ కుమార్ తండ్రి శ్రీ పి. దత్తాత్రేయ (లేట్), ఇం.నెం. 5-1-34, వాసవి నిలయం, రాజీ సతీజీ రోడ్, ఆదిలాబాద్- 504001. 3) శ్రీమతి పి.వైశాలి భర్త పి.సచిన్ కుమార్, వాసవి నిలయం, రాజీ సతీజీ రోడ్, ఆదిలాబాద్- 504001. ఖాతా నెం.లు: 62203232781, 39363474209, 39301822976, 39609734807, 39607527995, 40250090513, 40250090852, 40250091630, 40376882441 వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తం తేది: 21.11.2022 నాటికి రూ. 6,33,42,895.00/- (రూపాయలు ఆరు కోట్ల ముప్పై మూడు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మాత్రమే) మరియు తేది: 22.11.2022 నుండి వర్తింపుతో భవిష్యవడ్డీ & ఖర్చులతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని 8లో చదవబడు సదరు నిబంధనలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు 27.02.2023న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునదేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం రూ.6,33,42,895.00 + వానిపై తేది: 22.11.2022 నుండి వర్తింపుతో భవిష్యవడ్డీ & ఖర్చుల క్రింద వర్తించును.

చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను వినియోగించుకొనగలరని రుణగ్రహీత అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

స్థిరాస్తి వివరణ

1) ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిలాబాద్ జిల్లా, ఆదిలాబాద్ టౌన్, మదిరాయిల్‌పూర్ రాంపూర్ రోడ్ వద్ద ఉన్న ఎం.నెం. 3-1-264/1బి, సర్వే నెం.45లో డాక్యుమెంట్ నెం. 5563/2010 తేది: 26.08.2010 ప్రకారం పడిగెల గణేష్ కుమార్ తండ్రి శ్రీ పి.దత్తాత్రేయ (లేట్) పేరున ఉన్న 1 ఎకరం 1 గుంట & పడిగెల సచిన్ కుమార్ తండ్రి శ్రీ పి.దత్తాత్రేయ (లేట్) పేరున ఉన్న 1 ఎకరం 1 గుంట మొత్తం ఎ.2.02 గుంట విస్తీర్ణము గల పాక్షికమైన భూమి & భవనము మరియు అందులో ఉన్న ప్లాంట్ & మిషనరీ & స్క్రాప్/ ఇన్వెంటరీ. తూర్పు: రోడ్డు, పడమర: నాలా, ఉత్తరం: గంగు ఇల్లు, దక్షిణం: మధుర ఆయిల్ మిల్.

2) డాక్యుమెంట్ నెం. 1594/2012 తేది: 23.05.2012 ప్రకారం శ్రీ పి.సచిన్ కుమార్ తండ్రి శ్రీ పి.దత్తాత్రేయ (లేట్) పేరున ఉంది హైదరాబాద్, దోమలగూడ, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్ వెనుక, ఎస్‌విఎస్‌ఎస్ సంకల్ప్, బ్లాక్-బి, 5వ అంతస్తు, నెర్వ్ నెం. 52-ఎ & 53-ఎ, ఇం.నెం. 1-2-597/36 నుండి 41 & 42/2లో 1760 చ.అ.ల విస్తీర్ణము గల నివాస ఫ్లాట్ నెం. 506. తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం.

3) డాక్యుమెంట్ నెం. 3936/2013 తేది: 30.05.2013 ప్రకారం శ్రీమతి వైశాలి పడిగెల్లార్ భర్త పడిగెల సచిన్ కుమార్ పేరున ఉంది పోచెర గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 25/4 గల ఎ. 1.10 గుం.ల విస్తీర్ణము గల భూమిలోని పాక్షికమైన ఖాళీ భూమి దక్షిణ భాగము. తూర్పు: ఎం.నాగన్న యొక్క వ్యవసాయ భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎం.అశన్న యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: సచిన్‌కు విక్రయించిన భూమిలోని మిగిలిన భాగము

4) డాక్యుమెంట్ నెం. 3937/2013 తేది: 30.05.2013 ప్రకారం శ్రీమతి వైశాలి పడిగెల్లార్ భర్త పడిగెల సచిన్ కుమార్ పేరున ఉంది పోచెర గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 25/4 గల ఎ. 1.10 గుం.ల విస్తీర్ణము గల భూమిలోని పాక్షికమైన ఖాళీ భూమి దక్షిణ భాగము. తూర్పు: ఎం.నాగన్న యొక్క వ్యవసాయ భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎం.సంజీవ్ యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: మాదితీకు విక్రయించిన భూమిలోని మిగిలిన భాగము.

తేది: 27.02.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి,SBI, SARB-II, Hyd

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ | దోర్ నెం.30-22-79, కొల్లిపార శ్రీరాములు వీధి, 1వ అంతస్తు, ఎస్.టి.వి బ్యాంక్ ప్రక్కన, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 13(2) క్రింద)

ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన) యొక్క అధీకృత అధికారి వారి రిజిస్టర్డ్ కార్యాలయము : "త్రిశూల్", సామర్థేశ్వర్ గుడి ఎదురుగా, నెహ్రూబ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., దోర్ నెం.30-22-79, కొల్లిపార శ్రీరాములు వీధి, 1వ అంతస్తు, ఎస్.టి.వి బ్యాంక్ ప్రక్కన, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002 మరియు కార్పొరేట్ ఆఫీస్ బొంబాయి టైయింగ్ మిల్స్ కాంపౌండ్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, పౌర్ణి, ముంబాయి-400025 సెక్యూర్డ్ క్రెడిటార్ వారి యొక్క పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు జారీ చేయడమైనది.

1) అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : 1) శ్రీ శ్రీమన్నారాయణ తిరుక్కొవల్లూరి, తండ్రి. శోభనాద్రి తిరుక్కొవల్లూరి, దోర్ నెం.48-12-1, రింగ్ రోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ, కృష్ణా (జిల్లా), ఆంధ్రప్రదేశ్-520004. మరియు : శ్రీ శ్రీమన్నారాయణ తిరుక్కొవలూరి (ఏకైక ప్రొప్రయిటర్), C/o.మెస్సర్స్ నిర్రికాన్ ఇంజినీర్స్, దోర్ నెం.54-14-26ఎ, శ్రీనివాస నగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ, కృష్ణా (జిల్లా), ఆంధ్రప్రదేశ్-520003. మరియు : శ్రీ శ్రీమన్నారాయణ తిరుక్కొవలూరి, తండ్రి. శోభనాద్రి తిరుక్కొవలూరి, దోర్ నెం.9-1-3/5, ఎర్ర వంతెన సెంటర్, అమలాపురం, తూర్పు గోదావరి (జిల్లా), ఆంధ్రప్రదేశ్-520004. మరియు : శ్రీ శ్రీమన్నారాయణ తిరుక్కొవలూరి, తండ్రి. శోభనాద్రి తిరుక్కొవలూరి, ఫ్లాట్ నెం.309, అమీర్ మహల్ అపార్ట్‌మెంట్స్, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029. 2) శ్రీమతి శిరీష తిరుక్కొవలూరి, భర్త. శ్రీమన్నారాయణ తిరుక్కొవల్లెరి, దోర్ నెం.48-12-1, రింగ్ రోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ, కృష్ణా (జిల్లా), ఆంధ్రప్రదేశ్-520004.

అకౌంట్ నెం. : PHR006905524039 ఎన్.పి.ఎ తేదీ : 08.10.2022 డిమాండ్ నోటీసు తేదీ : 10.02.2022
బకాయి మొత్తం : తేది.11.02.2022 నుండి తదుపరి వడ్డీతో (ఈ మొత్తం వడ్డీ సహా ప్లస్ 10.02.2022 వరకు జరిమానా ఛార్జీలు) ఒప్పందం యొక్క ముగింపు మీద మొత్తం కలిగిన బకాయిలు తేది.10.02.2022 నాటికి రూ.1,88,58,819/- (అక్షరాల ఒక కోటి ఎనభై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)
షెడ్యూల్ ఆస్తి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రేషన్, అమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని, అమలాపురం గ్రామం, ఎర్ర వంతెన ఏరియా, ఆర్.ఎస్.నెం.336/2, దోర్ నెం.9-1-3/5 లోని మొత్తం భూమి విస్తీర్ణం 484.00 చ.గజాలు లేదా 404.62 చ.మీ.లలోని జి+1 ఆర్.సి.సి. భవనం కలదు. హద్దులు : తూర్పు : దేవరాపల్లి శాంతి కుమార్ గారికి చెందిన ఆస్తి, దక్షిణం : రోడ్డు, పడమర : గొవ్వల సుబ్రహ్మణ్యం గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : గొవ్వల ప్రసాద రావు గారికి చెందిన ఆస్తి.

2) అప్లికెంట్/కో-అ